




epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 176 | 22-09-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00


### జూరాల ఆయకట్టుకు నీళ్లు

# ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం



జూరాల:

**జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు. వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు."కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు.**

పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం. ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. వచ్చే సీజన్‌కు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం" అని అన్నారు.

### హౌతీలపై దాడికి అమెరికా రెడీ..

## చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..



యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. 2

### వందేమాతరంపై కర్ణాటక

## అసెంబ్లీలో మళ్లీ రగడ

2



## స్పీకర్‌ను దూషించిన కేసు.. తాతా మధు, నవీన్‌రెడ్డికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్:

శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను దూషించిన కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలకు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. వారిని అరెస్టు చేయొద్దంటూ గతంలో నాంపల్లి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పీపీ నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను తాతా మధు, నవీన్‌రెడ్డి అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులపైనా దాడి చేశారని చెప్పారు. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డికి ఉన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది.



### ఢిల్లీ సెషన్స్ కోర్టులో

## సోనియా గాంధీకి చుక్కెదురు

ఇంటర్నెట్ డెస్క్:

ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీకి చుక్కెదురైంది. ఆమె ఓటరు నమోదు వివాదంలో ఢిల్లీ సెషన్స్ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో ఆమె పేరు ఉందన్న ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ తిరస్కరణ ఉత్తర్వులను రద్దు చేసింది.



### హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై

## నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్



హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. 2



2

### దానం నాగేందర్ అనర్హత

## పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ

### జూరాల ఆయకట్టు రైతాంగానికి

## నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ



కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. 2

### ప్రజా ఉద్యమాల్లో కొండా

## లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్ఎస్ పుట్టిందని గుర్తుచేశారు. 2



### పదేళ్ల పాలనలో కేసీఆర్

## కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది: రమ్యా రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం.

2



# హౌతీలపై దాడికి అమెరికా రెడీ.. చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..

ఇంటర్నెట్ డెస్క్:

యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్లు సమాచారం. హౌతీ బలగాలు యెమెన్‌లోని ఎర్ర సముద్ర తీర ప్రాంతాల్లో, ముఖ్యంగా బాబ్ అల్-మందబ్ జలసంధి సమీపంలో ఆధిపత్యం సాధించడంతో సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో ఎంబీఎస్ ఫోన్‌లో మాట్లాడి, హౌతీలపై ప్రత్యక్ష సైనిక చర్య తీసుకోవాలని కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అంతకుముందు కూడా ఎంబీఎస్ ట్రంప్‌తో ఈ అంశంపై మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ట్రంప్ హౌతీలపై దాడులకు సిద్ధమయ్యారు.ట్రంప్ ఆదేశాల తర్వాత అమెరికా సైనిక కమాండర్లు హౌతీ స్థావరాలకు సంబంధించిన లక్ష్యాలను ఖరారు చేశారు. దాడులకు ఎంపిక చేసిన అమెరికా యుద్ధ విమానాలకు బాంబులను కూడా లోడ్ చేశారు. దాడులకు దాదాపు సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మరోసారి తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. దాడులు వద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం హౌతీలపై వైమానిక దాడులు ఉండవని అమెరికా అధికారులు తెలిపారు. ట్రంప్ నిర్ణయం వెనుక పలు అంశాలు ఉన్నట్లు సమాచారం. అమెరికా ఇప్పటికే ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో నిమగ్నమై ఉంది. ఈ సమయంలో యెమెన్‌లో హౌతీలపై మరో సైనిక చర్య వల్ల అమెరికా బలగాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అలాగే సౌదీ అరేబియా తరఫున హౌతీలపై నేరుగా యుద్ధంలోకి దిగడాన్ని అమెరికా అధ్యక్షుడి సన్నిహితులు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దీంతో హౌతీలపై సైనిక చర్యలకు ట్రంప్ ప్రస్తుతానికి వెనకడుగు వేసినట్టు సమాచారం. అయితే ఈ నిర్ణయం శాశ్వతమా లేదా తాత్కాలికమా అన్నది స్పష్టంగా లేదు.

# వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీలో మళ్లీ రగడ

ఇంటర్‌నెట్ డెస్క్:

వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీ, విధానసభలో సోమవారం కాసేపు రచ్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, పశ్చిమ కనుమలకు సంబంధించి కస్తూరిరంగన్ రిపోర్టుపై చర్చించడానికి కర్ణాటక ప్రభుత్వం మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోంది. సోమవారం అసెంబ్లీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందు నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అయితే, రెండు చరణాల తర్వాత కాంగ్రెస్ నేతలు పాడడం ఆపేశారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం మొత్తం చరణాలు పాడారు. కాంగ్రెస్ నాయకులు రెండు చరణాలే పాడడంతో బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తర్వాత వివిధ ప్రముఖులకు స్పీకర్ జీఎస్ పాటిల్ సంతాపం తెలిపారు. గత నెల 27న కన్నుమూసిన ఎమ్మెల్యే ఆర్‌బీ శిరియణ్ణవర్‌కు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాళి అర్పించారు.

### విధానసభలోనూ అదే సీన్

విధానసభలోనూ వందేమాతరంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇక్కడ కూడా అధికార పార్టీ నేతలు వందేమాతరంలోని రెండు చరణాలే పాడగా.. ప్రతిపక్ష బీజేపీ నేతలు మొత్తం చరణాలు ఆలపించారు. అధికార పార్టీ నేతలు రెండు చరణాలే పాడడంపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలి చైర్మన్ సలీం అహ్మద్.. రాజ్యాంగ పీఠికను చదువుతుండగానే బీజేపీ నేతలు మిగతా చరణాలను పూర్తిగా పాడారు. పూర్తి గేయాన్ని ప్లే చేయనందుకు ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేశారు. కాగా.. తన అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని మొదటి రెండు చరణాలనే పాడాలని కర్ణాటక ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది.

# హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్

హైదరాబాద్,

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.ప్రతి ఏడాది ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని బండి సంజయ్ తెలిపారు. ఈసారి కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి అనుమతించాల్సిందేనని స్పష్టం చేశారు. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్‌తో పాటు అరెస్ట్ చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ,

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో తెలంగాణ హైకోర్టు తనపై విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై దానం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం బుధవారం(సెప్టెంబర్ 23) విచారణ జరపనుంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ దానం నాగేందర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఇటీవల దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా తెలంగాణ హైకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. దానంపై అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది.

# కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి: జూపల్లి కృష్ణారావు

### కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు

### వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు

### జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన



అక్షరకలం ప్రతినిధి

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# జూరాల ఆయకట్టు రైతాంగానికి నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ

మహబూబ్ నగర్,

కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. ఎండా కాలానికి ఇక్కట్లు వస్తే.. ఎగువన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని.. అప్పుడు నీటిని విడుదల చేయించుకోవచ్చని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతుల ఆందోళనకు అండగా నిలుస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. నిన్న(ఆదివారం) జూరాల ప్రాజెక్ట్ కింద కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూరాల డ్యాం గద్వాల-ఆత్మకూరు రహదారిపై, కర్నూల్-గద్వాల రహదారిపై, కలెక్టరేట్ ముందు రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. రైతుల ఆందోళనకు బీజేపీ నేతలు మద్దతు తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయాలని.. సాగు చేసిన పంటలను కాపాడాలని వినతి చేశారు.

# పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది: రమ్యా రావు

ఇంటర్‌నెట్ డెస్క్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.

### గ్రామానికి సంబంధంలేని వారు కూడా పట్టాలు తీసుకున్నారు

సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు.

### చెప్పులు కూడా లేని సంతోష్‌కు కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

కరీంనగర్‌లో ఉన్నప్పుడు సంతోష్ రావుకు చెప్పులు కూడా లేవని రమ్యా రావు అన్నారు. ఇంట్లో పనిచేసే ఒక పనిపిల్ల డబ్బును కూడా ఆయన గుంజుకున్నారని, అలాంటి మనిషికి ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. 'మార్కుక్ గ్రామంలో ఆయనకు 9 ఎకరాల భూమి ఎలా వచ్చింది? బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో భూమి, ఇల్లు ఎక్కడి నుంచి వచ్చాయి? కరీంనగర్‌లో సింగిల్ బెడ్ రూమ్‌లో ఉన్న ఆయనకు 2018 తర్వాత కొండాపూర్, బంజారాహిల్స్‌లో ఆస్తులు ఎలా వచ్చాయి?' అని రమ్య నిలదీశారు. అక్కను, చెల్లిని ఇంటి నుంచి బయటకు పంపి సంతోష్ రావును ఎందుకు పక్కన పెట్టుకున్నారని కేటీఆర్‌ను ప్రశ్నించారు. సంతోష్ భార్య రోహిణి పేరు మీద నానక్ రామ్‌గూడలో పెద్ద కమర్షియల్ బిల్డింగ్ ఎలా వచ్చిందని ఆమె నిలదీశారు.

# ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

హైదరాబాద్,

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్‌ఎస్ పుట్టిందని గుర్తుచేశారు. ఉద్యమాలే ఊపిరిగా... పోరాటాలే పరమావధిగా బ్రతికిన ధీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లోనే పుట్టిందని.. జలదృశ్యం సాక్షిగా మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం పడిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని... వారి పేరును హార్టికల్చరల్ యూనివర్సిటీకి పెట్టుకుని గౌరవించిందన్నారు. నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

# జూరాలలో 9 టీఎంసీల నీళ్లు.. రైతులకు ఎందుకివ్వరు? నిరంజన్ రెడ్డి ఫైర్

వనపర్తి జిల్లా,

జూరాల ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు తాగు, సాగునీటి అవసరాలపై అవగాహన లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 9 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయన్నారు. తాగునీటి అవసరాలకు 1.05 టీఎంసీల నీళ్లు మాత్రమే అవసరమని చెప్పుకొచ్చారు. స్థానిక నాయకులకు అవగాహన లేకుండా తొమ్మిది ంవీజల నీటి నిల్వ ఉంచి.. రైతుల సాగుకు నీళ్లు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. సాగునీటి అవసరాలకు ఆరు టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చని సూచించారు. తాగునీటి అవసరాలకు నీళ్లు లేకపోతే కర్ణాటకలో 150 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని.. అక్కడి ప్రభుత్వాన్ని అడిగి తీసుకునే వెసులుబాటు ఉందని వెల్లడించారు.ఎమ్మెల్యేలకు, మంత్రులకు సాగునీటిపై కనీసం అవగాహన లేదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్‌కు పేరొస్తుందనే కక్షతో రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి వంక పెట్టి సాగునీరు ఇవ్వకుండా దొంగ డ్రామాలాడుతున్నారని ఫైర్ అయ్యారు. 'నీటి లెక్కల విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్టుగా ఉంటే.. నన్ను జైలుకు పంపండి. లేదంటే మీరు ముక్కు నేలకు రాసి చంపలేసుకుని రైతులకు సాగునీటిని ఇవ్వండి' అని డిమాండ్ చేశారు.నీటి వాటాలను తేల్చాల్సిన కేంద్ర ప్రభుత్వం.. పక్క రాష్ట్రాల నేతలతో కుమ్మక్కై తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు.. పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్‌ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని.. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. జూరాలలో నీళ్లు ఉన్నాయని.. రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పంటలు ఎండిపోతే.. మీ రాజకీయ భవిష్యత్తు ఎండిపోతుంది. రైతుల ఉసురు తగులుతుంది' అంటూ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ మాస' కార్యక్రమం



**రాయికల్ సెప్టెంబర్ 21(అక్షర కలం):**

రాయికల్ పట్టణంలోని రాయికల్ 02 మినీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు మచ్చ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. గర్భిణులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సరైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలు,పండ్లు,పాలు,గుడ్లు వంటి సమతుల్య ఆహారాన్ని (బ్యాలెన్స్డ్ డైట్) క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రక్తహీనత బారిన పడకుండా ఉండటానికి ఐరన్, క్యాల్షియం కలిగిన పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా,వర్షాకాలం దృష్ట్యా పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతగానో ముఖ్యమని,చేతులను శుభ్రంగా కడుక్కోవడం,కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమారాణి,అంగన్వాడీ టీచర్ పుష్పలత,బైరి ఉమారాణి,ఏఎన్ఎం ఫాతిమా,ఆశా కార్యకర్తలు సరిత,విజయలక్ష్మి,గర్భిణులు,బాలింతలు మరియు పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**రాయికల్ సెప్టెంబర్ 21(అక్షర కలం):**

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని రాయికల్‌లో పద్మశాలీలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితాన్ని నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం,యువజన సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్ అష్టమవాడ పెద్దలు, యువజన సంఘ కార్యవర్గం, చేనేత కార్మికులు, అభిమానులు తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన (11) పోలీస్ అధికారులు ఎస్.జలీల్, జె.రవి, ఎస్.ఖాసిం అలీ, కె.వెంకటేశ్వర రావు, కె.చెన్నారావు, ఎస్.శ్రీనివాసరావు, బి.పిచ్చయ్య, జి.హరి, ఎస్.వెంకట కోటిరెడ్డి, ఆర్.కాళహస్తి, బి.పెద రాజేందర్ లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, అసోసియేషన్ అధ్యక్షుడు హేమనాద్ పాల్గొన్నారు.

# "ఎర్రబోడులో" మహా అన్నదాన కార్యక్రమం..

**అక్షర కలం/ సింగరేణి:**

సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామ శ్రీ గణేష్ ఉత్సవ పెద్దల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి జరుగుతున్న శ్రీ గణేష్ ఉత్సవ సంబరాలు ఈ ఏడాది అంబరాన్ని అంటుతున్నాయి.. సోమవారం సాయంత్రం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 600 కు పైగా భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడప పుల్లారావు, కడియాల రాజు, వజ్జా రామారావు,పండగ కొండయ్య,,పాకాల పాటి తిరుపతయ్య, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, కురసం శ్రీను,కాటేపల్లి నవీన్,కొండ జ్యోతి బాస్, సామ్రాట్,కనికరపు నాగయ్య,కురసం సత్యనారాయణ, మహిళలు భోజడ్ల చిట్టెమ్మ, అనిచిన్ని చిట్టెమ్మ, దమ్మాలపాటి సుజాత, మోకాళ్ళ కౌసల్య, పూణెం చిట్టెమ్మ, సుంకర సాయమ్మ, యువతి యువకులు తదితరులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించి గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకి సేవ చేయటం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



# అక్టోబర్‌లోగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు: మంత్రి తుమ్మల

**సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం**

**25 రోజుల్లో టన్నెల్ పనులు పూర్తి చేయాలి: అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. పంటలను కాపాడేందుకు గోదావరి జలాల వినియోగం**

**కమలాపురం పంప్‌హౌస్ నుంచి అన్నదైవం ప్రాజెక్టుకు నీటి విడుదల**

**కుమ్మరిపాడులో హై లెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డు ప్రారంభం**





**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:**

సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలను అందించి రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద సీతారామ ప్రాజెక్టు టన్నెల్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి, టన్నెల్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ కింది భాగంలో ఉన్న ఖాళీలను కాంక్రీట్‌తో పటిష్టంగా నింపాలని, గ్రౌటింగ్, ప్యాకింగ్, కాంక్రీట్ పనులను సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. టన్నెల్ పనుల్లో నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. టన్నెల్‌కు సంబంధించిన మిగిలిన పనులను 25 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు మంత్రికి వివరించారు. అక్టోబర్ నెలలో టర్నల్ పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టన్నెల్ లైనింగ్, కెనాల్ లైనింగ్, రోడ్ క్రాసింగ్స్ తదితర మిగిలిన పనులను సమన్వయంతో వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం

**ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు**

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి సోమేశ్వరరావు సూచించారు. సోమవారం



అందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో నిమ్మ, జామ, కూరగాయలు, పూల తోటలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. ఉద్యానవన పంటల సాగులో పాటించాల్సిన మెళకువలు, పంటల యాజమాన్య పద్ధతులు, దిగుబడి పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్‌లో భాగంగా రైతు స్వర్ణలత నిర్మించుకున్న ప్యాక్‌హౌస్‌ను జిల్లా ఉద్యాన శాఖ అధికారి పరిశీలించారు. ప్యాక్‌హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.40 లక్షల వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతు వెంకటేశం ఏర్పాటు చేసుకున్న ఫార్మ్ పాండ్‌ను పరిశీలించారు. 20 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు, 3 మీటర్ల లోతు కలిగిన ఫార్మ్ పాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.90 వేల వరకు రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. కొత్తగా పూల తోటలు సాగు చేస్తున్న రైతులకు కూడా ప్రభుత్వం ఎకరాకు రూ.8 వేల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి సమత, హెచ్ ఈఓ సంగయ్య స్వామి, రైతులు వెంకటేశం, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్21:**

దర్గపల్లి గ్రామంలోని యం పి యు పి స్ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు అందించిన వివిధ సామగ్రిని పాఠశాలకు అందజేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను, ఎడ్ల సోమిరెడ్డి పాఠశాల వంటగదికి రేకులను, పుల్లూరు వెంకటేశం విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులను, మేదిని మహేందర్ రెడ్డి వాటర్ ప్యూరిఫైయర్ ను, ఫ్యాన్లను, పదిరే నరసింహారెడ్డి, అందజేశారు. ఈ సందర్భంగాఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు అందించడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు.



మాజీ ఏఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు సహకరించడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. యం ఈ ఓ దేశిరెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం కేవలం 10 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ సంవత్సరం 43 మంది విద్యార్థులు చేరడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేసిన సర్పంచ్, పాలకవర్గం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులుకల్పించేందుకుగ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు విలువైన సహకారం అందించిన దాతలను యం ఈ ఓ దేశిరెడ్డి, సర్పంచ్ పెంబర్లశైలజరమేష్,ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాలలో మెరుగైన వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వారుపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు యాదవ రెడ్డి, నాగలక్ష్మి, పరమేశ్వరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు నరసింహారెడ్డి,అనురాధశ్రీనివాస్,విజయనారాయణరెడ్డి, గొడుగు ప్రసాద్, లావణ్య మల్లేశం, నవీన్ రెడ్డి, కొల్ల నరేందర్ రెడ్డి, జీల శ్రీనివాస్, విద్యార్థులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం

**అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్21:**

సిద్దిపేట జిల్లా రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం, వారు సమర్పించిన నివేదికల్లోని అబద్ధాల పుట్ట సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైంది. చిన్నకోడూరు మండలం మెడిపల్లి గ్రామంలోని ముఖిస పాపిరెడ్డి మరియు సత్తనారాయణ రెడ్డికి సంబంధించిన వివాదాస్పద ప్రభుత్వ సర్వే నంబర్లు 11, 76, 96, 97 భూములపై సిద్దిపేట ఆర్‌డీఓ కార్యాలయం సమర్పించిన నివేదిక పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడుకున్నదని అన్నారు సోమవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో బాధితుడు నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి, ఆర్టీఐ సర్టిఫైడ్ కాపీలతో అధికారుల ఘోర తప్పిదాలను నిరూపించడం జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. విచారణలో తేలిన షాకింగ్ నిజాలుఎమ్మార్వో ఆఫీసులో అసలు ఫైళ్లే లేవు చిన్నకోడూరు ఎమ్మార్వో కార్యాలయంలో ఈ భూముల ఎన్‌ఓసీ



కి సంబంధించిన ఎలాంటి రికార్డులు లేదా అసలు ఫైళ్లే లేవని సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న అధికారిక కాపీల ద్వారా రుజువైంది. అసలు కార్యాలయంలో ఫైలే లేనప్పుడు, ఆర్‌డీఓ ఏ రికార్డులను పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారో అర్థం కావడం లేదని బాధితుడు ఆరోపించారు. మోటార్ అర్జీనే ల్యాండ్ ప్రొసీడింగ్స్ ఆర్‌డీఓ కార్యాలయం నుండి తీసుకున్న రికార్డులను పరిశీలించగా, నివేదికలో చూపిన డీఆర్ నంబర్లు పూర్తిగా వేరే మండలానికి చెందినవిగా తేలింది. మరీ ఘోరంగా, అధికారులు కలెక్టర్‌కు పంపిన ప్రతిపాదనల్లో రావురుకుల గ్రామానికి చెందిన కుంభం రాజి రెడ్డి' అనే వ్యక్తి తన బావి మోటార్ కనెక్షన్ గురించి ఇచ్చుకున్న అర్జీ సమాచారం ఉండడం గమనార్హం. ఒక సాదాసీదా మోటార్ అర్జీ నంబర్లను తీసుకొచ్చి, ఇక్కడ మెడిపల్లి భూముల మినహాయింపు ప్రొసీడింగ్స్‌గా అధికారులు చూపించారు. రిఫరెన్స్ లేఖ జ/805/2017 లో రికార్డుల తారుమారు: కలెక్టర్‌కు ఆర్‌డీఓ పంపిన ప్రొసీడింగ్ ప్రపోజల్స్ రిఫరెన్స్ లేఖ నెం. జ/805/2017 లో పూర్తిగా వేరే గ్రామానికి సంబంధించిన సమాచారాన్ని చొప్పించి, ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించేలా తప్పుడు నివేదికను సృష్టించారు.

**సమగ్ర విచారణకు డిమాండ్**

ఎలాంటి క్షేత్రస్థాయి విచారణ చేపట్టకుండా, ఆఫీసులో అసలు ఫైళ్లే లేకుండా, వేరే మండలం మోటార్ అర్జీల నంబర్లను వాడుతూ కలెక్టర్ గారిని సైతం తప్పుదోవ పట్టించిన సిద్దిపేట ఆర్‌డీఓ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేశారు. ఈ భూములపై నిష్పక్షపాతంగా మరో ఉన్నతాధికారితో సమగ్ర విచారణ రీ ఎంక్వయిరీ జరిపించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు సమర్పించిన అర్జీలో కోరారు.

# వీణవంక మండల స్థాయి సమీక్ష సమావేశం..

**వీణవంక, సెప్టెంబర్ 21 ( అక్షర కలం ):**

వీణవంక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్ సల్మాన్ రాజ్ అధ్యక్షన జరిగింది. ఈ సమావేశంలో 45 రోజుల అభివృద్ధి కార్యక్రమల గురించి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ ఇసుక లారీల వల్ల దుమ్ము లేస్తూ




ప్రజలు ఆరిగోస పడుతున్నారని రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులను నిలదీశారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో ప్రభాకర్, ఎంఈఓ శోభారాణి, ఏవో గణేష్, ట్రాన్స్కో ఏఈ సురేష్, వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్, వివిధ శాఖల అధికారులు సర్పంచులు పాల్గొన్నారు..

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# డిజిటల్ చీకట్లలో చిన్నారులకు ఆశాదీపం

**డిజిటల్ విప్లవంలో భాగమైన సోషల్ మీడియా మానవ సంబంధాలను, సమాచార మార్పిడిని వేగవంతం చేసినప్పటికీ, దాని వెనుక దాగి ఉన్న చేదు నిజం నేడు యావత్ సమాజాన్ని తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా నిరపరాధులైన చిన్నారులపై జరుగుతున్న ఆన్‌లైన్ లైంగిక వేధింపులు, వారి అశ్లీల దృశ్యాల ప్రసారం నైతిక సరిహద్దులన్నింటినీ తుడిచిపెట్టేస్తున్న దారుణమైన నేరం. ఈ నేపథ్యంలోనే చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన సమాచారాన్ని ఇకపై నేరుగా భారతీయ దర్యాప్తు సంస్థలకే అందజేస్తామని సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' తాజాగా అంగీకరించడం ఆహ్వానించదగిన పరిణామం. కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి, చట్టపరమైన బాధ్యతను గుర్తుచేసిన తర్వాతే ఈ నిర్ణయం వెలువడింది. ఇప్పటివరకు ఇలాంటి దురాగతాలకు సంబంధించిన సమాచారం అమెరికాకు చెందిన 'నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్' (ఎన్‌సిఎంఇసి) ద్వారా చుట్టూ తిరిగి భారతీయ ఏజెన్సీలకు చేరేది.**

ఆ సుదీర్ఘమైన ప్రక్రియలో ఎంతో కీలకమైన సమయం వృథా కావడంతోపాటు బాధితులకు తక్షణ న్యాయం అందించడం లేదా నేరస్థులను సకాలంలో పట్టుకోవడం కష్టంగా మారేది. ఆ మధ్యవర్తిత్వపు అడ్డంకులను తొలగించి, మెటా నేరుగా భారత దర్యాప్తు సంస్థలకే నివేదించడానికి ముందుకు రావడం అనేది సైబర్ భద్రతా వ్యవస్థలో ఒక రకమైన పురోగతి అని చెప్పవచ్చు. డిజిటల్ ప్రపంచంలో మురిసిపోతున్న మన పిల్లలను సంపూర్ణంగా కాపాడేస్తుందని అనుకోవడం అమాయకత్వమే అవుతుంది. దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇస్తామని చెప్పడం మొదటి అడుగు మాత్రమేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు సైతం స్పష్టం చేయడం వెనుక ఉన్న తీవ్రతను మనం అర్థం చేసుకోవాలి. మన దేశంలో ఇంటర్నెట్ చౌకగా మారడం, ప్రతి ఇంటా స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో డిజిటల్ పరిజ్ఞానం లేని చిన్న పిల్లలు కూడా సులభంగానే ఈ డిజిటల్ ప్రపంచంలో చిక్కుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని వికృత మనస్తత్వం కలిగిన నేరగాళ్లు, గ్యాంగ్‌లు పిన్న వయస్కులను టార్గెట్ చేస్తున్నారు. ముసుగులు మారాలి ాాంజవతీఅంవఎవత్ డీప్‌ఫేక్ సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సాధనాలు విస్తృతమయ్యాక లైంగిక వేధింపుల స్వరూపం మరింత ప్రమాదకరంగా మారింది. నిజమైన చిత్రాలను వికృతంగా మార్చడం నుంచి, నకిలీ ప్రొఫైళ్లతో పిల్లలను బురిడీ కొట్టించే వరకు సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఆయుధంగా మలుచుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మెటా వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు కేవలం చట్టపరమైన నోటీసులు వచ్చినప్పుడో, లేదా ప్రభుత్వాల ఒత్తిడి పెరిగినప్పుడో మాత్రమే స్పందించడం కాకుండా, స్వచ్ఛందంగా తమ అల్గారిథమ్‌లను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఈ చట్టాన్ని చుట్టచుట్టి... సామాజిక మాధ్యమాల వ్యాపార నమూనా ప్రధానంగా లాభాపేక్షతో, కంటెంట్ వీక్షణల (వ్యూస్) ఆధారంగా నడుస్తుంది. నేరపూరిత లేదా వికృత కంటెంట్ వ్యాప్తి చెందకుండా ఆపే ప్రక్రియలో ఈ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతారహిత వైఖరి గతంలో అనేకసార్లు బహిర్గతమైంది. ప్లాట్‌ఫామ్‌లలోని అల్గారిథమ్‌లు వినియోగదారులను నిమిషాల తరబడి తమ వైపు తిప్పుకోవడానికే ప్రాధాన్యత ఇస్తాయి తప్ప, పిల్లల భద్రతకు సంబంధించి పటిష్టమైన ఫిల్టర్లను స్వతంత్రంగా నిర్మించడంలో తరచుగా విఫలమవుతున్నాయి. ఒకపక్క లాభాలను కోట్లలో కొల్లగొడుతూ, మరోపక్క సామాజిక బాధ్యతను విస్మరించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదనే సంకేతాన్ని భారత ప్రభుత్వం స్పష్టంగా పంపడం అభినందనీయం. భారతీయ చట్టాలకు లోబడి నడుచుకోవడం, ఇక్కడి కంటెంట్ నియంత్రణ వ్యవస్థలను పారదర్శకంగా ఉంచడం వంటి విషయాల్లో గ్లోబల్ టెక్ సంస్థలు కఠినమైన నిబంధనలను ఎదుర్కోవాల్సిందే. లీగల్ నోటీసులకు స్పందిస్తూ మెటా తీసుకున్న ఈ నిర్ణయం ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు కూడా ఒక హెచ్చరికలా పనిచేయాలి. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు తాజా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ కానీ కేవలం సమాచార మార్పిడితోనే నేరాలు ఆగిపోవు. మెటా సమాచారం ఇచ్చినా, దాన్ని స్వీకరించి అంతే వేగంగా చర్యలు తీసుకోగల సాంకేతిక, చట్టపరమైన సన్నద్ధత మన దర్యాప్తు సంస్థలకు ఉందా అన్నది ఇక్కడ కీలకమైన ప్రశ్న. మన సైబర్ క్రైమ్ విభాగాలకు అత్యాధునిక సాంకేతిక శిక్షణ, మౌలిక వసతులు, తగినంత సిబ్బందిని కేటాయించకపోతే, లభించిన సమాచారం మూలనపడే ప్రమాదం ఉంది. నేరం జరిగిన వెంటనే బాధితుడికి రక్షణ కల్పించడం, నేరస్థుడిని చట్టం ముందు నిలబెట్టడం, ఆ నివేదిత దృశ్యాలను ఇంటర్నెట్ నుంచి పూర్తిగా తుడిచిపెట్టడం అత్యంత త్వరితగతిన జరగాలి. దీనితోపాటు, డిజిటల్ సమాజంలో తల్లిదండ్రులు, పాఠశాలల పాత్ర కూడా ఏమాత్రం తక్కువ కాదు. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ పొందండి తాజా వార్తలు సేవ క్యాలెండర్‌లు ఎంచుకోండి పిల్లలు ఇంటర్నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశంపై నిరంతర పర్యవేక్షణ, అవగాహన



ఉండాలి. విద్యాసంస్థల్లో సైబర్ సురక్షిత ప్రవర్తనపై బాలబాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలి. సైబర్ భద్రత అనేది కేవలం ప్రభుత్వం లేదా టెక్ కంపెనీల బాధ్యత మాత్రమే కాదు, ఇది సామాజిక విధి. మెటా అంగీకారం అనేది ఆన్‌లైన్ నేరాలపై జరుగుతున్న సుదీర్ఘ పోరాటంలో ఒక ఆశాకిరణం మాత్రమే. భవిష్యత్తులో మన పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలంటే చట్టాల కఠిన అమలు, టెక్నాలజీ నియంత్రణ, సామాజిక చైతన్యం త్రికరణ శుద్ధిగా ముందుకు సాగాల్సి ఉంది.

# గిరిజనులకు ఆర్థిక చేకూర్పుకు భద్రగిరి మార్ట్ అందుబాటులోకి తేవడం ప్రశంసనీయం

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,

అక్షర కలం / భద్రాచలం



అడవులలో దొరికే అటవీ ఉత్పత్తులు, సేంద్రియ ఆర్గానిక్ ఉత్పత్తులు, ఎస్ హెచ్ జి గిరిజన మహిళలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఎంతో దూర దృష్టితో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ కృషితో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ చాలా అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా పిఓ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని భద్రగిరి మార్ట్ ను ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులతో కలిసి ఆయన సందర్శించి మార్ట్ లోని అటవీ ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగకరమైన అనేక అటవీ వస్తువులను ఈ మార్ట్ లో అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఎస్ హెచ్ జి గిరిజన మహిళలు మరియు ఆర్గానిక్ పంటలు పండించే గిరిజన రైతుల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ను కల్పించడంతోపాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసిన ఈ మార్టును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉంచిన గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు సరైన గుర్తింపు ఇవ్వడం, అలాగే వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం ప్రజలు గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజన ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, భద్రగిరి మార్ట్ మేనేజర్ జయరాజ్, విజిలెన్స్ కమిటీ మెంబర్ వెంకటేశ్వర్లు, భద్రగిరి మార్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ, గ్రామపంచాయతీలలోని ఇళ్లను జీవో నెంబర్ 76 ప్రకారం రెగ్యులర్ చేయాలి.

ఇల్లందు ప్రజావాణి లో ప్రజలతో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు.

అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-





స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో ఇల్లందు టౌన్ లోని స్టేషన్ బస్తీ, మండలానికి చెందిన సీఎస్పీ బస్తీ, తిలక్ నగర్, విజయ లక్ష్మీ నగర్ గ్రామ పంచాయతీ ల పరిధిలో గల ఇండ్లకు జీ ఓ నెంబర్ 76 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని ముఖ్యంగా సీఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీ కిచెందిన దేవులపల్లి యాకయ్య నగర్ లో గత 8 ఏండ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు,ఇందిరమ్మ ఇళ్ళు, త్రాగు నీరు,కరెంటు, ఇంటి నంబర్లు,మౌలిక సదుపాయాల కల్పించాలని విజ్ఞప్తి చేస్తు ప్రజలతో కలిసి ఇల్లందు ప్రజావాణి మండల పరిషత్ సూపరెండెంట్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా గా ఇళ్లు లేని పేద ప్రజలు సీఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీ పరిధిలో దేవుల పల్లి యాకయ్య నగర్ లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ప్రజలు పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ కనీసం త్రాగు నీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, అనేక సార్లు తహశీల్దార్, ఎండిఓ కార్యాలయాల ముందు నిరవధిక దీక్షలు చేపట్టినప్పటికి పాలకులు, అధికారులు పట్టించుకోక పోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు సింగరేణి ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఇండ్ల పట్టాలు లేకపోవడమని ఆ ప్రాంతాల ప్రజలు నివాసాలకు జీ ఓ 76 ద్వార రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. వెంటనే 76 జీ ఓ ను విడుదల చేసి తిలక్ నగర్, విజయ లక్ష్మీ నగర్, సీఎస్పీ, గ్రామ పంచాయతీలు స్టేషన్ బస్తీల లో ఉన్న అన్ని నివాస గృహాలకు పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ,మేంతిని కోటమ్మ, షేక్ రేష్మా, హసీనా, యాకూబ్ పాష,రాజు, భవాని, గడ్డం వెంకన్న,హబీబున్నిసా, నీలారాణి, హెమ్లి,కౌసల్య, స్వరూప, అమ్మి, మూడ్ కృష్ణ,అమీనా,మలేఖ, మంగ,జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## పాపాల చిట్టా బయట పెడతాం.. ప్రజల్లో దోషులుగా నిలబెడతాం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



జగిత్యాల/ధర్మారం సెప్టెంబర్ 21 (అక్షర కలం) రానున్న రెండేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేసిన అవినీతి చిట్కాలు బయటపెట్టి ప్రజల ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మాజీ మంత్రి హరీష్, రావు, కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ లను దోషులుగా నిలబెడతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రం కేంద్రంలో పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ప్రజలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతిని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా బయటపెట్టారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు దళితులు ధర్నా చేస్తే పసుపు నీళ్లతో శుద్ధిచేసిన సంఘటనపై నేటి వరకు కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్న అసైన్మెంట్ భూముల బాగోతాన్ని బయటపెట్టి పేద దళితులకు పంపిణీ చేస్తున్న మంత్రి తెలిపారు. 10ఏళ్ళు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి అన్నారు. రానున్న రెండేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో జరిగింది అవినీతిని ప్రజల ముందు ఉంచి బీఆర్ఎస్ నాయకులను దోషులుగా నిలబెడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

## నిరంతర సాధన తోనే పోలీస్ ఉద్యోగం కల సాకారం.

### సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక.



జగిత్యాల, సెప్టెంబర్ 21: (అక్షర కలం) నిరంతర సాధన కఠోర శ్రమ ద్వారానే పోలీసు ఉద్యోగం కల సాకారం అవుతుందని సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక అన్నారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా జగిత్యాలలో గత 45 రోజులుగా నిర్వహింపబడుతున్నపోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ ఉచిత శిక్షణ ముగింపు సందర్భంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలంటే శారీరక ఫిట్నెస్ తో పాటు రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందన్నారు. సేవా భారతి ద్వారా గత 45 రోజులుగా ఉచితంగా ఏర్పాటుచేసిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్ మాట్లాడుతూ పోలీస్, రక్షణ రంగంలో ఉద్యోగం సాధించడం దేశసేవ తో సమానమని అన్నారు. ఒక 45 రోజులుగా సేవ భారతి ఆధ్వర్యంలో నిష్ణాతులైన ఊటీ పరీక్షలో విజయం సాధించే విధంగా అన్ని పాఠ్యాంశాలను బోధించడంతోపాటు శారీరక పరీక్షలో ఉత్తీర్ణత సాధించేవిధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. పరీక్షకు మరో 60 రోజులు ఉన్నందున ఈ రెండు నెలల సమయాన్ని వృధా చేయకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఇక్కడ నేర్పిన సమయపాలన, క్రమశిక్షణను తమ జీవితాలకు అన్వయించుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యశస్వి ఎంటర్ప్రైజెస్ అధినేత కోటగిరి శ్రీనివాస్, సేవాభారతి జిల్లా అధ్యక్షులు ఎస్పి సుబ్రహ్మణ్యం, వాల్మీకి ఆవాసం అధ్యక్షులు పురుషోత్తం, ఆదిలాబాద్ జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు అశోక్ రావు,బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, వెంకటేశ్వరరావు,సత్యం జీ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ఘన సన్మానం

రాయికల్ సెప్టెంబర్ 21(అక్షర కలం):

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ, కష్టకాలంలోనూ ప్రజలకు అండగా నిలిచిన వైద్యులను భూపతిపూర్ యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కరోనా మహమ్మారి, స్వైన్‌ఫ్లూ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు భయాందోళనలకు గురైన సమయంలోనూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించిన డాక్టర్ జలందర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రాజేశం, డాక్టర్ రాము, డాక్టర్ మధులను యువమిత్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి వైద్యుడికి చెట్టు మొక్కను అందజేసి, వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్యులను గుర్తించి గౌరవించడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యువమిత్ర యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు,యువమిత్ర యూత్ సభ్యులు, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

రంగారెడ్డి అక్షర కలం



ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.
జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, విజ్ఞప్తుల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు.అదేవిధంగా జిల్లాలోని సమస్యలకు సంబంధించి వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికల్లో ప్రచురితమైన సమస్యలను కేవలం వార్తలుగా కాకుండా ప్రజల సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలుగా పరిగణించి, వాటి వాస్తవ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

### విద్య, వైద్యం, గృహ నిర్మాణ శాఖలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో విద్య, వైద్య, గృహ నిర్మాణ తదితర శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ప్రజల దృష్టికి వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలకు కారణాలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.




# 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# సంక్రాంతి బరిలో మెగా 158 మూవీ

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది.

# డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు

తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

# టాక్సిక్‌ను సక్సెస్ ఫుల్‌గా తీసి చూపా

'టాక్సిక్' ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.–








# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం-- కలెక్టర్ చంద్రశేఖర్

## ఆన్‌లైన్‌లో ప్రతి అర్జీ నమోదు

## రాష్ట్రీయ పోషణ్ మాహ్ పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షిస్తూ ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కారం అయితే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్ ,మండల కేంద్రాలలో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని స్థాయిల్లో ఫిర్యాదుల పరిష్కారాన్ని ప్రత్యేక అంశంగా పరిగణించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదుల విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని, ఒకవేళ ఏదైనా కారణం చేత పరిష్కారం కానట్లయితే ఎందుకు పరిష్కారం కాలేదో కూడా తెలియజేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదులన్నింటిని ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 54, ఇతర శాఖలకు 75,మొత్తం 125 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు తొమ్మిదవ రాష్ట్రీయ పోషణ మహ పై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# బీబీనగర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



అక్షరకలం బీబీనగర్

తెలంగాణ మలిదశ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, పోరాటాలు మరవలేనివని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పలంచి శ్రీకాంత్, శివయ్య, బద్రిశం, మహేశ్ గౌడ్, మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, వీరస్వామి,పరంకుశం, శ్రీనివాసు, సత్యనారాయణ, అశోక్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



అక్షర కలం, చౌటుప్పల్

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల రమేష్ ముదిరాజ్,ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు మెరుగు పెద్ద సాయిలు కి16,000 వేల రూపాయలు,దోటి బిక్షమయ్య కు 20,000 వేల రూపాయలు,పెట్టుగల యాదయ్యకు 20,000 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు పెద్ద జంగయ్య,లింగంపల్లి జలంధర్,పర్సగోని నరసింహ,7 ఏడవ వార్డు మెంబర్ లింగంపల్లి రమేష్,మెరుగు నాగేంద్రబాబు,బండి అశోక్,లింగంపల్లి రాజు,జంగయ్య లింగంపల్లి వెంకటేశం,మేకల యాదగిరి, మెరుగు లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# బొమ్మల చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



అక్షర కలం, చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామంలో వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాటు చేసిన బొమ్మల చెరువును యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాన్ష్ యాదవ్,చౌటుప్పల్ సీఐ,మధుసూదన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నిమజ్జనాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టిన భద్రతా ఏర్పాట్లు,అవసరమైన మరమ్మతు పనులు,ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ జి. మన్మథ కుమార్,మున్సిపల్ కమిషనర్,గ్రామ పంచాయతీ సిబ్బంది ఆర్,బి శాఖ సిబ్బంది,వైద్య శాఖ సిబ్బంది,విద్యుత్ శాఖ సిబ్బంది,తదితరులు,పాల్గొన్నారు.

## వద్యా తండాలో పోషణ మాసోత్సవం

అక్షరకలం దేవరకొండ,

పోషణ మాసం సందర్భంగా సోమవారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వద్యా తండా అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజువారీ ఆహారంలో పోషక విలువలు ఉన్న పదార్థాలను భాగం చేసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా సిరి ధాన్యాలు, చిరు ధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. మన గ్రామీణ ప్రాంతాల్లో సులభంగా లభించే మునగాకు, కరివేపాకు, వివిధ రకాల ఆకుకూరలు, తాజా కూరగాయల్లో లభించే విటమిన్లు, పోషకాల గురించి మహిళలకు అవగాహన కల్పించారు.




గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి వచ్చి 'ఆరోగ్య లక్ష్మి' భోజనాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేరిపల్లి గ్రామ సర్పంచ్ పద్మ బలరామ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి. చిట్టెమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, పద్మ, శాంతాబాయి, సుజాత, బంగారి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలి -- ఎమ్మెల్యే బాలు నాయక్

అక్షరకలం దేవరకొండ



?తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని పదేళ్ల పాటు అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి వ్యక్తిగత ఆస్తులు కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే బాల నాయక్ మండిపడ్డారు. పేదలకు గజం భూమి కూడా దొరకని పరిస్థితి ఉంటే, అధికారంలో ఉన్న సమయంలో వందల ఎకరాల భూములు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయో లెక్కలు చెప్పాల్సిన బాధ్యత సదరు ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూరు గ్రామ పరిధిలోని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి సంబంధించిన సుమారు 54 ఎకరాల ఫామ్‌హౌస్ సమీపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం ఎంతమాత్రం రాజకీయ కక్ష సాధింపు కాదని, భూములకు సంబంధించిన నిజానిజాలు తేల్చాలన్నదే ప్రజల ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఒకవేళ సదరు స్థలంలో ఇనాం, అసైన్డ్ లేదా ఇతర వివాదాస్పద ప్రభుత్వ భూములు ఉంటే చట్టప్రకారం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. భూమి ప్రభుత్వానిదైతే వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. నల్లగొండ గడ్డ దోపిడీకి, దందాలకు వేదిక కాదని.. ప్రజల కోసం పోరాడిన పూర్వ నాయకుల వారసత్వాన్ని తాము కాపాడుతామని హెచ్చరించారు. ప్రభుత్వ, ఇనాం, అసైన్డ్ భూముల విషయంలో ఎక్కడైనా అక్రమాలు జరిగి ఉంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, జగదీశ్‌రెడ్డి వెంటనే తన భూముల రికార్డులను బహిర్గతం చేయాలని కోరారు. ?ఈ నిరసన కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫామ్‌హౌస్ హరీష్‌రావు సొల్లు కబుర్లు చెబుతున్నారు -- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరు అక్షరకలం



ఆలేరు నియోజకవర్గానికి వచ్చి హరీష్‌రావు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని, రాష్ట్రంలో కరెంటు కోతలు ఉన్నాయంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు. పదేళ్ల పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర నలుమూలలా ఫామ్‌హౌస్‌లు నిర్మించుకున్న హరీష్‌రావుకు మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడిన వాతావరణ పరిస్థితులు, ప్రాజెక్టుల్లో నీటి కొరత వంటి అంశాలను కూడా రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతులకు, ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తూ ముందుకు సాగుతుంటే, దీనిపైనా చిల్లర రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గంధమల్ల ప్రాజెక్టును పూర్తి చేయలేదని, ఆలేరు నియోజకవర్గానికి రావాల్సిన తపాస్‌పల్లి నీళ్లను తరలించుకుపోయిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని ధ్వజమెత్తారు. మోటకొండూరులో గత ప్రభుత్వ హయాంలో ఎంఆర్ఓ, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, డబుల్ రోడ్లు, వంగపల్లి అండర్‌పాస్ బ్రిడ్జి వంటి పనులను పట్టించుకోలేదని, తమ ప్రభుత్వంలోనే ఈ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫామ్‌హౌస్‌ల వ్యవహారాలపై అసెంబ్లీలో జరుగుతున్న చర్చల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే హరీష్‌రావు ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. హరీష్‌రావు ఎన్ని సమావేశాలు పెట్టినా "ఆలేరు గడ్డ కాంగ్రెస్ అడ్డా" అని, ప్రతిపక్షంలో ఉండి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడం మానేసి బురదజల్లే యత్నాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలి

## -- జిల్లా ఆస్పత్రి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీర్చాలని సీఐటీయూ డిమాండ్

అక్షరకలం నల్గొండ



జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ స్లీపర్స్ తదితర కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని హాస్పిటల్ ఆర్ఎంఓ ను కలిసి మాట్లాడడం జరిగింది. అనంతరం కార్మికుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏప్రిల్ లో నియమించిన 30 మంది కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని గతంలో నుండి పనిచేస్తున్న కార్మికుల పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి మొదటి తారీకు నే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు వేస్తామని ప్రకటిస్తున్నప్పటికీ నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో ఒక నెల తర్వాత 25 నుండి 30 తారీఖు లోపు వేతనాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సక్రమంగా పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వేతనాలు చెల్లింపు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునగ వెంకన్న, ఒలికి లలిత, పి. ఎండాలు, ఏ. కృష్ణయ్య, భాస్కర్, శివ, వినోద్, రమేష్, జానమ్మ, నిర్మల, బాలు, భరత్, శైలజ, శిరీష, కవిత, నాగమణి, పాల్గొన్నారు.

# తెలంగాణ కోసం జీవితాంతం త్యాగం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

తుంగతుర్తి, సెప్టెంబర్ 21 ( అక్షర కలం):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని తుంగతుర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన సొంత ఇంటినే పార్టీ కార్యాలయంగా ఇచ్చి ఉద్యమానికి అండగా నిలిచారని గుర్తు చేశారు. స్వార్థానికి తావులేకుండా ప్రజల కోసం, తెలంగాణ కోసం పోరాడిన



బాపూజీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని యువతకు, భవిష్యత్ తరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు గుండగాని దుర్గయ్య, గోపగాని దుర్గయ్య, పూర్ణ నాయక్, గోపగాని రమేష్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, మల్లెపాక రాములు, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, తూం లింగయ్య, తూం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 32 ఫిర్యాదులు

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగరావు లకు అందజేశారు. కాగా వచ్చిన అర్జీలు అన్నింటిని పెండింగ్ లో పెట్టకుండా నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అక్టోబర్ 2 నాటికి 'ఎస్ఐఆర్' ప్రక్రియ పూర్తి కావాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశం**

**డేటా నమోదులో తప్పులు లేకుండా చూడాలని కలెక్టర్లకు సీఈవో సుదర్శన్ రెడ్డి సూచన**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





నల్లగొండ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విచార పూర్తయినవి ఇంకా విచారించవలసినవి డిస్పోజల్ స్టేటస్‌కు సంబంధించిన పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సర్ పురోగతిని జిల్లా కలెక్టర్ వివరిస్తూ... జిల్లాలో ఎస్ఐఆర్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పెండింగ్ ఫారాల పరిష్కారం వేగంగా పూర్తి చేస్తామని వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన డిస్పోజల్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. కంప్యూటర్‌లో డేటా నమోదు సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వెరిఫికేషన్‌కు బదులుగా అవసరమైన చోట డిక్లరేషన్ తీసుకోవాలని తెలిపారు. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8లకు సంబంధించిన దరఖాస్తుల విచారణ సమయంలో అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన పనులన్నింటినీ అక్టోబర్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని, సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టరేట్ జే. శ్రీనివాస్ ,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి, తదితరులు హాజరయ్యారు.

# ఓట్ల 'కోత'

## -- నేతల ఆశలకు గండి !

## --నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1.58 లక్షల ఓట్లు గాయబ్

## --దేవరకొండలో అత్యధికం, మునుగోడులో కనిష్టం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాబోయే ఎన్నికల కోసం వ్యూహాలు రచిస్తున్న రాజకీయ పార్టీల నాయకులు, ఆశావహ అభ్యర్థులకు స్పెషల్ సమ్మరీ రివిజన్ (సర్ ) ప్రక్రియ బిగ్ షాక్ ఇచ్చింది. తుది ఓటర్ల జాబితా సవరణల్లో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఊహించని రీతిలో భారీగా ఓట్ల తొలగింపు జరగడంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన, అలజడి మొదలైంది. తమకు ఖచ్చితమైన ఓటు బ్యాంకు అని భావించిన పేర్లే జాబితా నుంచి మాయమవ్వడంతో అభ్యర్థులు బెంబేలెత్తిపోతున్నారు. లక్షన్నరకు పైగా ఓట్లకు ఎసరు..?జిల్లాలోని 33 మండలాలు, 3 డివిజన్లు, 6 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటి పరిధిలో పోలింగ్ కేంద్రాల సంఖ్య గతంలో ఉన్న 1,812 నుంచి ప్రస్తుతం 1,861కి పెరిగింది. అయితే, పోలింగ్ కేంద్రాలు పెరిగినప్పటికీ ఓటర్ల సంఖ్య మాత్రం భారీగా తగ్గిపోవడం గమనార్హం. సర్ ప్రక్రియకు ముందు (25 జూన్ 2026 నాటికి) 15,16,253 మంది ఓటర్లు ఉండగా ఆగస్టు 17 నాటికి 13,57,618 మందికి తగ్గింది. మొత్తం తొలగించిన ఓట్లు1,58,635.

**- పెండింగ్‌లో వేలాది ఓట్లు...**

?ఓట్ల తొలగింపు ప్రక్రియలో భాగంగా అధికారులు మొత్తం 2,68,798 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. వీరిలో కేవలం 95,854 మంది మాత్రమే అధికారుల నోటీసులకు స్పందించారు.?మిగిలిన 1,49,249 మంది నోటీసులకు హాజరుకాకపోవడం, సరైన పత్రాలు సమర్పించకపోవడం, బి ఎల్ వో లు/ ఏఈఆర్వోల వద్ద పరిశీలన పెండింగ్‌లో ఉండటంతో నాలుగు కేటగిరీల కింద తొలగింపు వర్గంలోకి చేరిపోయారు.?మరో 4,017 మందికి అధికారులు ఇంకా





నోటీసులు ఇవ్వాల్సి ఉంది. ఈ ప్రక్రియ మొత్తాన్ని ఈ నెల చివరి నాటికి వేగవంతంగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**ఊడిన ఓట్ల వివరాలు...**

నియోజకవర్గం వారిగా తొలగించిన ఓట్లు దేవరకొండ 36,815 (అత్యధికం - ప్రథమ స్థానం),
నల్లగొండ 31,890, మిర్యాలగూడ 31,412,
నాగార్జునసాగర్ 21,314 నకిరేకల్ 20,169,
మునుగోడు17,035 (అత్యల్పం - చివరి స్థానం)

**--- అసెంబ్లీ రేసులో ఉలిక్కిపాటు..!**

ఏకంగా 1.58 లక్షల ఓట్లు ఊడిపోవడం అంటే ఏ చిన్న విషయాన్నీ తేలిగ్గా తీసుకోవడానికి వీల్లేకుండా పోయింది. గత ఎన్నికల్లో కొన్ని వేల ఓట్ల స్వల్ప తేడాతో గెలిచిన స్థానాల్లో ఈ పరిణామం మరింత కలకలం రేపుతోంది. దేవరకొండలో దెబ్బకు దెబ్బ.. జిల్లాలోనే అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గంలో 36,815 ఓట్లు లేచిపోవడం అక్కడి నేతలను కోలుకోలేని విధంగా కోలుకోలేని మానసిక ఒత్తిడికి గురిచేస్తోంది. నల్లగొండ, మిర్యాలగూడల పరిస్థితి అంతే.. జిల్లా కేంద్రమైన నల్లగొండలో 31,890, వ్యాపార, పారిశ్రామిక కేంద్రమైన మిర్యాలగూడలో 31,412 ఓట్లు గల్లంతయ్యాయి. ఇక్కడ ఉండే వలస ఓటర్లు, డబుల్ ఓట్లు, సరైన సమాచారం ఇవ్వని వారిపై అధికారులు వేటు వేయడంతో ఇరు నియోజకవర్గాల బరిలోని నేతలు ఆందోళన చెందుతున్నారు. ఇక సాగర్, నకిరేకల్, మునుగోడులలో సైతం.. నాగార్జునసాగర్ (21,314), నకిరేకల్ (20,169) లలో ఇరవై వేలకు పైగా ఓట్లు తొలగించగా, అత్యల్పంగా తొలగింపు నమోదైన మునుగోడులోనూ ఏకంగా 17,035 ఓట్లు ఎగిరిపోయాయి. మునుగోడు వంటి ఉత్కంఠభరిత పోరు జరిగే స్థానంలో 17 వేల ఓట్ల వ్యత్యాసమంటే అభ్యర్థుల తలరాతలను తిరగరాయడానికి తగినంత సంఖ్య.

**---నవంబర్ 5 వరకు ఆఖరి అవకాశం...**

?ఓటర్ల జాబితాలో సవరణలు, చేర్పులు, మార్పుల కోసం ఈ ఏడాది నవంబర్ 5 వరకు సమయం అందుబాటులో ఉంది. తొలగించిన ఓట్లలో తమ మద్దతుదారుల ఓట్లను తిరిగి నమోదు చేయించుకునేందుకు, గల్లంతైన వివరాలను సరిచేసుకునేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఓ ల ఆఫీసుల చుట్టూ పరుగులు తీస్తున్నారు. దరఖాస్తుల ప్రక్రియ ముగిసేనాటికి ఈ గణాంకాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయోనని జిల్లా రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరకలం నల్గొండ**

తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి గాను క్రిస్టియన్ మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు "గ్రాఫిక్స్ డిజైన్ విత్ ఏఐ టూల్ " కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి. విజయేందర్ రెడ్డి తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత, 18 నుండి 35 ఏళ్ల వయస్సు ఉండి, బిసి -సి లేదా బాప్టిజం సర్టిఫికేట్ కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 25వ తేదీ లోగా కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో కానీ, శివాజీనగర్‌లోని సాఫ్టెక్ ఎడ్యుకేషనల్ సొసైటీలో కానీ దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఇతర వివరాలకు 9440727085 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ నేత14వ వర్ధంతిలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ మరియు నల్గొండ జిల్లా పద్మశాలి జిల్లా నాయకులు



**అక్షరకలం :నల్లగొండ**

ఈ రోజు కొండ లక్ష్మణ్ బాపూజీ నేత 14వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేద్రం లో హైదరాబాద్ రోడ్డు జిల్లాముఖద్వారం లో పద్మనగర్ సమీపంనద్దు గల విగ్రహాని కీఘనంగా జిల్లా బీసీ సంక్షేమ సంగమ్ కమిటీ మరియు పద్మశాలి కుల సంగం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళు లు అరిపించారు ముడుతరాల ఉద్యమం యోధుఅస్టివత్వ ఉద్యమరూప కల్పన కు. అంకిత భావం త్యాగాలకు నెలవు. నిజం నిరంకుశపాలన ను ఏదిరించిన దిరుడు. సామజిక తెలంగాణా నే సంపూర్ణ తెలంగాణా గా పరిగణించిన ముఖ్య మంత్రి పదవి అందుకోవడానికి అవకాశాలు ముందుకు తెచ్చుకో న్నా మాజీ మంత్రి వర్యులు మాజీశాసనమండలచైర్మన్ మరియు కార్పొరేషన్ చైర్మన్. 5సార్లు శాసనసభ్యునిగా కొనసాగిన బహుజన జాతికే ఆదర్శ నేత తెలంగాణా ఏర్పాటు కోసం మంత్రి పదవి ని త్యాగం చేసిన త్యాగశిలి. రాజకీయం గా ఆదర్శం గా అన్ని కులాల కీ జాతుల కీ మతాల కీ ముందు నిలిచినా బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి బాబూజీ ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంగం జాతీయ వైస్ ప్రెసిడెంట్ మిర్యాల యదగిరి మరియు పొట్టబత్తుల సత్యనారాయణ నేతా నల్లగొండ జిల్లా పద్మశాలి సంగం ప్రెసిడెంట్ మరియు దుడుకు లష్మినారాయణ నేత నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంగం ప్రెసిడెంట్ మరియు వనమాల సునీత దేవి బీసీ సంక్షేమ సంగం మహిళా ప్రెసిడెంట్ నల్లగొండ జిల్లా మరియు అల్ ఇండియన్ సీనియర్ సోసైటీ జాతీయ సంగం ప్రెసిడెంట్ మరియు పెండ్యామ్ ధనుంజయ్ నేత పద్మశాలి యూవజన సంగం ప్రెసిడెంట్. అల్లి సుభాష్ యాదవ్ కార్పొరేటర్ మరియు పున్నగణేష్ నెత. కార్పొరేటర్. మరియు పుట్ట వెంకన్న గౌడ్ నల్లగొండ పట్టణ ప్రెసిడెంట్ బీసీ సంగం మరియు కర్నాటియాదగిరి ,మాచగిరి మరియు విరమళ్ళు నాగరాజు మరియు గద్దె నాగరాజు మరియు వనమాల నరసింహ నేత అఖిల భారత బహుజన సేన జిల్లా కన్వీనర్ మరియు వనమాల రామకృష్ణ నేత సీనియర్ జర్నలిస్ట్ ప్రకాష్ టైమ్ మరియు కేమా సత్యనారాయణ నేతా మరియు గంజి శ్రీనివాస్ నేతా నల్లగొండ జిల్లా పద్మశాలి సంగం సీనియర్ నాయకులు మరియు గంజి కార్తీక్ నేతా మరియు వనమాల నరేష్ నేతా వనమాల వంశీ నేతా తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ పారిశుద్ధ్య ఏర్పాట్లు

**చిట్యాల : సెప్టెంబర్ 21, ( అక్షర కలం )**



గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా పారిశుద్ధ్య, ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయిస్తూ చిట్యాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. పాండు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22, 23 తేదీల్లో పెద్దకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న చెరువు వద్ద గణేష్ నిమజ్జన పాయింట్, జాతీయ రహదారి సమీపంలో మూడు షిఫ్టుల్లో సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. నిమజ్జన ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. ఎంపీవో ఎ. కోటేష్, ఆర్ఐ అమర్నాథ్, ఆర్ఐ షరీఫ్ పర్యవేక్షకులుగా నియమించి, సిబ్బంది విధులను పర్యవేక్షించి రోజువారీ నివేదిక సమర్పించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

## మరికల్ పీఎం శ్రీ పాఠశాలలో బహుమతుల ప్రధానం :- సూర్యచంద్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో :

**నారాయణపేట, సెప్టెంబర్, 21, అక్షర కలం:**

మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్-14, అండర్-17 విభాగాల్లోని కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు సూర్యచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఈ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా మంచి సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని, సూర్యచంద్ర ఫౌండేషన్ తరపున ఎప్పుడూ ప్రోత్సాహక బహుమతులు అందిస్తూనే ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరత్నమ్మ, ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, యువకులు పెంట మీది రాఘవేందర్, పి. రామకృష్ణ, ఎం. రఘు, పి. శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## టియూడబ్ల్యూజె వైద్యశిబిరం విజయవంతం

**- శిబిరాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి**

**- ఇలాంటి క్యాంపులు జర్నలిస్టులకు చాలా అవసరంః ఎమ్‌డి ఖాదర్‌బాబా**

**- ప్రెస్ క్లబ్ కృషి.అభినందనీయం: కె.రాం నారాయణ**

**- ఖమ్మంలో యశోద ఉచిత వైద్య శిబిరం విజయవంతం..**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



టియూడబ్ల్యూజె(ఐజెయూ) ఖమ్మం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఖమ్మంలోని యశోద క్లీనిక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిపిఆర్ఓ ఎం.ఏ గౌస్, టియూడబ్ల్యూజె(ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభం అనంతరం అదనపు కలెక్టర్ పరీక్షలు చేయించుకున్నారు. అనేక ఒత్తిడుల మధ్య పని చేస్తున్న జర్నలిస్టులకు ఇలాంటి వైద్య శిబిరాలు అవసరమని అభిప్రాయపడ్డారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్‌బాబా మాట్లాడుతూ అనేక ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి కారణవుతున్న జర్నలిస్టుల తమ పని బాధ్యతల్లో పడి ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని, ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ద్వారా ఎంతో ప్రయోజనం ఉందని పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ మాట్లాడుతూ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, బోన్ పరీక్షలు, ఈసిజి, షుగర్, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు. యశోద హాస్పటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ శ్రీ హర్ష జిఆర్ , డాక్టర్ మురళీ, డాక్టర్ కీర్తి కృష్ణ వైద్యసేవలందించారు. జర్నలిస్టు కుటుంబ సభ్యులు విరివిగా పాల్గొని ఉచిత వైద్యసేవలు పొందారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎం.భూపాల్, యూనియన్ రాష్ట్ర నాయుకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మోహిద్దీన్, పసపులేటి సత్యనారాయణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం, కోశాధికారి పిన్ని సత్యనారాయణ, నగర కమిటీ కోశాధికారి ఏలూరి వేణు, పలువురు జిల్లా, నగర, ప్రెస్‌క్లబ్ నాయకులతో పాటు యశోద క్లీనిక్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



# టీబీ రహిత జిల్లాగా నారాయణపేటను తీర్చిదిద్దాలి--జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట, సెప్టెంబర్,21(అక్షర కలం)**

నారాయణపేట జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి సకాలంలో పరీక్షలు నిర్వహించి, సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయడమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ఆధ్వర్యంలో పీహెచ్‌సీలు, ఎంపీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పరీక్షలు విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో



ఇప్పటివరకు 54,684 మందికి ఛాతీ పరీక్షలు, ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి, వారికి తప్పనిసరిగా టీబీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వంద శాతం స్క్రీనింగ్ పూర్తి చేసి, టీబీ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో అవసరమైన వాలంటీర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు టీబీపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు వైద్య, పంచాయతీరాజ్, విద్య, కార్మిక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్ర మోహన్, జిల్లా టీబీ అధికారి, డీవైఎస్‌ఓ, డీఈఓ, డీపీఓ, జిల్లా కార్మిక అధికారి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తెలంగాణ గొర్రెలు, మేకల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

కేటీ దొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త శ్రీధర్ కులకర్ణి అలియాస్ ఇర్కిచేడు బాపనయ్య కూతురి నిశ్చితార్థ వేడుక రాయచూర్ జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేటీ దొడ్డి మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కె. శ్రీను, ఈశ్వర్, బిల్డర్ రామకృష్ణ, ఆర్. రాఘవేంద్ర, అయ్యప్ప, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తీలైర్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం:



**నారాయణపేట, సెప్టెంబర్,21(అక్షర కలం)**

మరికల్: 11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు తీలైర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 129 మంది లబ్ధిదారులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు, వైద్య సలహాలు మరియు ఆయుర్వేద ఔషధాలను పొందారు. ప్రజలకు ఆయుర్వేద వైద్య విధానం, ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యాధుల నివారణలో ఆయుర్వేదం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లిగ్రామ సర్పంచ్ ఉప్పు మురహరి, ఉప సర్పంచ్ గుడిగండ్ల అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది, మరికల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. హరీష్ చంద్ర, ఫార్మసిస్ట్ శ్రీమతి రుక్మిణి, యోగా ఇన్‌స్ట్రక్టర్లు రవి, శ్రీమతి మహేశ్వరి, ఏఎన్ఎం మంజుల దేవి, తీలైర్ సబ్‌సెంటర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలను చేరువ చేయడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణ మరియు వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందించాలి



**నారాయణపేట, సెప్టెంబర్,21(అక్షర కలం)**

ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలి. అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు...... జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చే జారీ చేయబడింది.

## క్రీడల్లో పల్లవి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**మహమ్మదాబాద్, సెప్టెంబరు 21. అక్షర కలం:**

మండలంలోని నంచర్ల గేట్ వద్ద ఉన్న పల్లవి పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చాటి మండలస్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఇటీవల మహమ్మదాబాద్ మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్--14 క్రీడా పోటీల్లో పల్లవి పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న జి. హరీష్ ఖోఖోలో, జి. వరుణ్‌తేజ్ వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో ప్రతిభ కనబరిచి మండల జట్టుకు ఎంపికయ్యారు.



**జిల్లా స్థాయి పోటీలకు సన్నద్ధం**

మండలస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు త్వరలో మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ సాధించేందుకు క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధన ఎంతో అవసరమని తెలిపారు. మండలస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. సురేష్‌కుమార్, బాలమణి, జహీదా, సరిత, కవిత, కావేరి, చంద్రకళ, సిబ్బంది రవీంద్రచారి, మురళి, వెంకటమ్మ, కల్పనతో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుంట కట్టకే ఎసరు..!

### కొమ్మిరెడ్డిపల్లిలో సుంటి కుంట ఆక్రమణ యత్నాలపై ఆరోపణలు

### యంత్రాలతో కట్ట చదును.. మట్టి తరలింపు.. చెట్లు, పొదల తొలగింపు

### కళ్లముందే జరుగుతున్నా అధికారుల పర్యవేక్షణ ఏది? గ్రామస్థుల నిలదీత

**గండీడ్, సెప్టెంబరు 21. అక్షర కలం:**

గండీడ్ మండలం కొమ్మిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సుంటి కుంట కట్టకు ఆక్రమణల ముప్పు పొంచి ఉందనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కుంట కట్ట ప్రాంతంలో యంత్రాలతో మట్టి తవ్వకాలు చేపట్టి, కట్టపై ఉన్న చెట్లు, పొదలను తొలగించి నేలను చదును చేసిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో కుంట కట్టను క్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కట్టను చదును చేస్తే.. ఆక్రమణకు బాట వేసినట్టేనా?**

సుంటి కుంట కట్ట పరిధిలో మట్టి తవ్వకాలు, చదును పనులు చేపట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. తొలుత చెట్లు, పొదలు తొలగించడం.. ఆపై మట్టిని తవ్వి ప్రాంతాన్ని చదును చేయడం.. ఇలా దశలవారీగా కట్ట స్వరూపాన్నే మార్చే ప్రయత్నం జరుగుతోందా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కుంటలు, కట్టలు కేవలం ప్రభుత్వ భూములు మాత్రమే కాకుండా గ్రామ ప్రజల నీటి అవసరాలకు ఉపయోగపడే ప్రజా ఆస్తులని, వాటి పరిరక్షణలో నిర్లక్ష్యం జరిగితే భవిష్యత్తులో తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

**యంత్రాలు దిగే వరకు అధికారులకు సమాచారం లేదా?**

కుంట కట్టపై యంత్రాలు తిరిగే స్థాయిలో పనులు జరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కట్ట పరిధిలో మట్టి తవ్వకాలు ఎవరి అనుమతితో జరిగాయి? మట్టిని ఎక్కడికి తరలించారు? చెట్లు, పొదలను తొలగించేందుకు ఎవరు అనుమతిచ్చారు? కట్ట హద్దులు ఎక్కడివరకు ఉన్నాయి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది.

**నేడు మట్టి.. రేపు కట్టే మాయం?**





కుంట కట్టలను రక్షించాల్సిన అధికారులు మౌనం వహిస్తే ఆక్రమణదారులకు మరింత ధైర్యం వచ్చే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే అడ్డుకట్ట వేయకపోతే రేపటికి కట్ట ఆనవాళ్లే కనిపించకుండా పోయే ప్రమాదం ఉందని అంటున్నారు. కుంట భూములు క్రమంగా ఆక్రమణలకు గురై, చివరకు ప్రజల ఉమ్మడి ఆస్తి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లే పరిస్థితి రాకముందే అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

**సర్వే చేసి హద్దులు తేల్చాలి**

సుంటి కుంట కట్టపై వెంటనే సమగ్ర సర్వే నిర్వహించి, కట్టకు సంబంధించిన హద్దులను స్పష్టంగా గుర్తించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. కట్ట ప్రాంతంలో జరిగిన మట్టి తవ్వకాలు, మట్టి తరలింపు, చెట్లు--పొదల తొలగింపుపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. అవసరమైతే సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీ అధికారులు సంయుక్తంగా స్థల పరిశీలన చేయాలని అంటున్నారు.

**అధికారుల మౌనం వెనుక కారణమేంటి?**

కుంట కట్ట పరిరక్షణ విషయంలో అధికారులు ఇప్పటికైనా కదులుతారా? లేక కళ్లముందే కట్ట రూపురేఖలు మారిపోయే వరకు వేచి చూస్తారా? అన్న ప్రశ్నలు గ్రామస్థుల నుంచి వినిపిస్తున్నాయి. ఆక్రమణకు ప్రయత్నాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు కట్ట భూమిని పరిరక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సుంటి కుంట కట్టపై జరుగుతున్న పనులపై అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కొమ్మిరెడ్డిపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

# పాలమూరు రైతాంగాన్ని పణంగా పెట్టిన రేవంత్ సర్కార్

జూరాల నలువైపులా పోలీస్ జులుం దారుణం

పోరాడుతున్న రైతులపై లాఠీచార్జి హేయం

మంత్రులు జూపల్లి,వాకిటి లు వైదొలగాలి

ఊరూరా హస్తం గుర్తుకు శవ యాత్రలు

రైతులకు అండగా నిలిచిన బీఆర్ ఎస్ నేతల అరెస్ట్ లు సిగ్గుచేటు

కేసీఆర్, కేటీఆర్ అనుమతితో గద్వాల్ లో

“పల్లె పిడికిలి పోరు సభ

రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విమర్శలు

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

కృష్ణా నది ప్రవాహాన్ని కుట్రపూరితంగా ఏపీకి వదిలేసి రిజర్వాయర్లను ఎండమావులుగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వంత జిల్లా రైతాంగాన్ని రాజకీయాలకు పణంగా పెట్టాడని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నరేళ్లుగా నదీజలాల అంశంలో రేవంత్ సర్కార్ విషపూరిత ధోరణిని అవలంభిస్తోందని దుయ్యబట్టారు. ఉమ్మడి పాలమూరులో 50 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన సాగు నీటి ప్రాజెక్టులను కావాలనే కాంగ్రెస్ పాలకులు ఖాళీ కుండల్లా మార్చేసారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే జూరాల ఆధారిత రిజర్వాయర్లను ఎండబెట్టి కుప్పం కు కప్పం కట్టేందుకు నడిగడ్డ రైతులతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఉన్న రిజర్వాయర్లను నింపి, నీళ్లిచ్చే చేవలేని హస్తం సర్కార్, కమీషన్ ల కోసం ర్యాలంపాడు, గుడెందొడ్డి రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పెంచుతామని గప్పాలు కొట్టడం అసహ్యాంగా ఉందన్నారు. ఎండిపోతున్న పంటలను చూసి గుండెలు మండిన రైతులు పోరాడుతుంటే, జూరాల నలువైపులా పోలీస్ జులుం కు దిగడం దారుణమన్నారు. రైతులపై సర్కార్ దాడికి బాధ్యత వహించి మంత్రులు జూపల్లి, వాకిటి శ్రీహరి లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతలకు అండగా నిలిచిన బీఆర్ ఎస్ నేతలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఖండించారు. ఈ దుర్మార్గపు సర్కార్ వైఖరిని వ్యతిరేకిస్తూ ఊరూరా హస్తం గుర్తుకు రైతులు శవ యాత్రలు చేస్తున్నారని తెలిపారు. రైతాంగానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపదని హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్ అనుమతితో త్వరలో గద్వాల్ లో “పల్లె పిడికిలి పోరు సభ” ను రైతుల పోరు ప్రభంజనంలా నిర్వహిస్తామని డాక్టర్ ఆంజనేయ గౌడ్ హెచ్చరించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955